A1TV NEWS

నేటి

APTEL 2023/16425

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 179 బుధవారం 31 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /



## వైసీపీకి మరో షాక్..

### -గుడ్ బై చెప్పనున్న బాలినేని..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 30: సార్వత్రిక ఎన్నికల ముందు అధికార వైసీపీ పార్టీకి వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే టికెట్ దక్కని నేతలు , అసంతృప్తి నేతలు వరుసగా పార్టీని వీడుతుండగా , తాజాగా టికెట్ హామీ ఉన్న నేతలు సైతం వైసీపీని వీడుతున్నారు.తాజాగా ఈ లిస్ట్‌లో పార్టీ కీలక నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పేరు వినిపిస్తోంది.

ఆయన వైసీపీకి గుడ్ బై చెప్పడానికి రెడీ అయ్యారనే వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. వచ్చే ఎన్నికల్లో పార్టీ అధిష్టానం బాలినేనికి ఒంగోలు అసెంబ్లీ టికెట్ ఖారారు చేశారు. అయితే ఆయన తన టికెట్‌తో పాటు ,ఒంగోలు ఎంపీ సీటు విషయంలో పట్టుపడుతున్నారనే విషయం అందరికి తెలిసిందే. సిట్టింగ్ ఎంపీ మాగుంటకు తిరిగి టిక్కిట్ ఇప్పించుకోవడానికి బాలినేని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

మిగతాది 4లో...

# సీఎం జగన్ చుట్టూ
# 144 వైఫై..!!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 30:

జగన్ రెడ్డి ఐదేళ్లు పాలన పూర్తి చేసుకుంటున్నారు. ఈ ఐదేళ్లూ సీఎం జగన్ ఎప్పుడూ ప్రజల్ని కలవలేదు. ఇక ముందు కలుస్తారని గ్యారంటీ లేదు. ఆయనకు అసలు అలాంటి ఆలోచనలు కూడా లేవు.ప్రజలు దగ్గరకు వస్తారని తెలుసు కాబట్టి ఆయన తన చుట్టూ వైఫైలా ఎప్పుడూ 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ అమలు చేసుకుంటూ గడిపేస్తున్నారు. పోలీసు రాజ్యం నిర్వహిస్తూ పాలన చేస్తున్నారు.



ముఖ్యమంత్రి ఇల్లు లేదా క్యాంప్ ఆఫీస్ అంటే.. సామాన్య ప్రజలకు ఓ ఆసరా. ఓ అర్జీ పట్టుకుని అక్కడికి వెళ్తే కుదిరితే సాయం.. లేకపోతే భరోసా అయినా ఇస్తారన్ననమ్మకం ఉంటుంది. కానీ జగన్ రెడ్డి ఇంటి దగ్గరకు అనుమతి లేకుండా చీమలు కూడా వెళ్లలేవు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆయన ఇంటి దగ్గర పోలీస్ యాక్ట్, 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. ఇంటి దగ్గర అంటే.. ఇంటి చుట్టుపక్కల అనుకుంటారేమో కానీ ఆ ఇంటికి ఐదు కిలోమీటర్ల పరిధిలో ఈ ఆంక్షలు అమలవుతూ ఉంటాయి. ప్రజలంటే ఇంత భయపడే ముఖ్యమంత్రి చరిత్రలో లేడు.. రాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాదర్బార్ నిర్వహిస్తామని ఓ డేట్ ఇచ్చారు. వెంటనే కొన్ని వేల మంది వచ్చారు. వారిని చూసి భయపడ్డారో పాదయాత్రలో ఇచ్చిన హామీల్ని అమలు చేయడం అసాధ్యనుకున్నారో కానీ ప్రజాదర్బార్ ఐదేళ్లలో ఒక్క సారి కూడా చేయలేదు సరి కదా%ా% ఇంటి దగ్గరకు ఎవర్నీ రానీయకుండా కట్టడి చేశారు. జగన్ రెడ్డిపాదయాత్రలో ప్రతి ఒక్కరికీ హామీలు ఇచ్చారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి.. అడిగిన డిమాండ్ నెరవేరుస్తామని చెప్పారు. పదవి చేపట్టిన వెంటనే వారంతా అడగడం ప్రారంభిచారు. కానీ జగన్ రెడ్డి పోలీసుల సాయంతో 144 సెక్షన్ విధించుకుని ఎవరికీ ముఖం చూపించకుండా ప్యాలెస్ లో గడిపేయడం ప్రారంభించారు.

బయటకు వస్తే ప్రజలు ప్రశ్నిస్తారని భయపడే ఏకైక సీఎం జగన్ రెడ్డి. అందుకే ఎవర్నీ దగ్గరకు రానీయరు. చివరికి సొంత పార్టీ నేతల్ని కూడా దగ్గరకు రానీయరు. ఇంతగా భయపడాల్సినంత హామీలు ఎందుకు ఇచ్చారో ఆయనకే తెలియాలి. నవరత్నాల పేరుతో ప్రచారం పేరుతో సొంత సంస్థకు వందల కోట్లు ప్రజాధనం దోచి పెట్టడం తప్ప చేసిందేమీ లేదు. త్వరలోనే ముఖ్యమంత్రికి వైఫైలా ఉండే 144 సెక్షన్ పీకేయడానికి జగన్ రెడీగా ఉన్నారు



## బీజేపీ నుంచి రాజ్యసభకు మెగాస్టార్ చిరంజీవి?

ఆంధ్రప్రభ అమరావతి జనవరి 30:

మెగాస్టార్ చిరంజీవి మళ్లీ రాజకీయాల్లోకి రాబోతున్నారా? అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది.ఏపీలో పాగా వేయాలని భావిస్తున్న బీజేపీ.. ఆ రాష్ట్రానికి చెందిన మెగాస్టార్ చిరంజీవిని పార్టీ తరుపున రాజ్యసభకు పంపాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఆయనను యూపీ నుంచి రాజ్యసభ బరిలో నిలపనున్నట్లు వార్తలు వస్తున్నాయి.కాగా.. ఇటీవల చిరంజీవికి కేంద్రం పద్మవిభూషణ్‌ను కూడా ప్రకటించిన విషయం తెలిసిందే.

# సీఎం జగన్‌కు ఎలక్షన్ స్లోగన్ లేకుండా చేస్తున్న చంద్రబాబు.



**-జగన్ డైలాగ్ లతో జగన్ కే చంద్రబాబు పర్ఫెక్ట్ కౌంటర్లు. -స్టైల్ మార్చిన టీడీపీ అధినేత - రొటీన్ స్పీచ్ లకు గుడ్ బై.**

**-మీ బిడ్డ అనే జగన్ స్లోగన్ కు..కాదు అతను క్యాన్సర్ గడ్డ అంటూ ఎన్కౌంటర్. -సిద్ధం అని జగన్ అంటే...ఓడించడానికి జనం సిద్ధం అంటూ కౌంటర్.**

**-ప్రజలే స్టార్ క్యాంపెయినర్లన్న సిఎం...అవును జగన్ పతనానికి జనమే స్టార్ క్యాంపెయినర్లన్న చంద్రబాబు.**

**-విశ్వసనీయత అనే జగన్ గొప్పలపై....లైవ్ లో వీడియోలు వేసి మరీ నిలదీస్తున్న ప్రతిపక్ష నేత.**

**-భిన్నంగా, సూటిగా, ఘాటుగా బాబు ప్రసంగాలు. -లెక్కలు, అంకెల స్థానంలో బాబు ప్రసంగాల్లో సామెతలు, సుమతీ శతకాలు.**

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 30:

నారా చంద్రబాబు నాయుడు స్టైల్ మార్చారు. సుదీర్ఘంగా, కొత్తదనం లేకుండా సాగే తన ప్రసంగాల తీరును సమూలంగా మార్చేశారు. రా కదలి రా సభల్లో చంద్రబాబు పసంగాలు ప్రజలను ఆలోచింప చేసేలా, వైసీపీ ప్రభుత్వాన్ని దుమనాడేలా, సిఎంను తూర్పార బట్టేలా సాగుతున్నాయి. అటు క్యాడర్ లో ఉత్సాహాన్ని నింపుతూ...ఇటు న్యూట్రల్స్ ను ఆలోచింపజేసేలా చంద్రబాబు ప్రసంగాలు కొత్త రూపు సంతరించుకున్నాయి. లాంగ్వేజ్ లో, బాడీ లాంగ్వేజ్ లో కొత్తదనం చూపుతూ ఆయన అనుసరిస్తున్న స్టైల్ క్యాడర్ కు కిక్కిస్తోంది. ప్రభుత్వం సమాధానం చెప్పుకోలేక డిఫెన్స్ లో పడే పరిస్థితి తెస్తోంది. సుమతీ శతకాలు, సామెతలు, పురాణ కథలు చెపుతూ...ఆసక్తి కలిగించేలా చంద్రబాబు ప్రసంగాలు సాగుతున్నాయి.

ముఖ్యంగా చెప్పాలి అంటే జగన్ కు ఎన్నికల స్లోగన్ లేకుండా చేయడంలో చంద్రబాబు పూర్తి ఫోకస్ పెట్టినట్లు ఆయన ప్రసంగాలు చూస్తే అర్థం అవుతుంది. 2019 ఎన్నికల్లో బై బై బాబు అంటూ వైసీపీ దూకుడుగా పోతే అధికారంలో ఉండి కూడా కౌంటర్ ఇచ్చుకోలేకపోయిన టీడీపీ...ఇప్పుడు అధికార పక్షానికి స్లోగన్ అనేదే లేకుండా చేస్తోంది.

జగన్ భీమిలి సభలో పద్మవ్యూహంలో చిక్కుకోవడానికి తాను అభిమన్యుడిని కాదు అర్జునుడిని అన్నారు. దీనిపై పీలేరు రా కదలి రా సభలో కౌంటర్ ఇస్తూ చంద్రబాబు అయ్యా పురాణ పురుషా నువ్వు అభిమన్యుడివీ కాదు...ఆయన తండ్రి అర్జునుడివీ కాదు. నువ్వు మా రాష్ట్ర ప్రజల పాలిట భస్మాసురుడివి అని సెటైర్ వేశారు. దీంతో జగన్ అంతెత్తున తనకు తాను చేసుకున్న పోలికను అవే పురాణాలను ప్రస్తావించి జగన్ గాలి తీసేశారు. జగన్ ఇక ఎప్పుడు అర్జునుడు అన్నా....ప్రతిపక్షం అంతా భస్మాసురుడు అని కౌంటర్ ఇచ్చేందుకు లైన్ ఇచ్చారు. దీంతో జగన్ ఎప్పుడు అర్జునుడితో పోల్చుకున్నా....భస్మాసురుడు అనే ప్రతి విమర్శ వినిపిస్తూనే ఉంటుంది.

ముఖ్యమంత్రి జగన్ తన సభల్లో మీ బిడ్డా మీ బిడ్డ అని ఊదరగొడుతున్నారు. దీంతో జగన్ మీ బిడ్డ కాదు క్యాన్సర్ గడ్డ అని చంద్రబాబు చాలా స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నారు. కేవలం పంచ్ డైలాగ్ కొట్టడమే కాకుండా ఆయా వర్గాలకు జగన్ పాలనలో జరిగిన నష్టాలను వివరిస్తూ ఎందుకు క్యాన్సర్ గడ్డో చెపుతూ ఎండగడుతున్నారు.

అలాగే మొన్న భీమిలి సభద్వారా జగన్ సిద్ధం అనే థీమ్ ను తీసుకుని జనంలోకి వెళ్లే పని మొదలు పెడితే...ఆ సభ మొదలవ్వకముందే సిద్ధం స్లోగన్ కు కౌంటర్ ఇచ్చి దాన్ని ఎన్ కౌంటర్ చేశారు చంద్రబాబు. అవును జగన్ నువ్వు చెపుతున్నట్లు అంతా సిద్ధం...నిన్న ఓడించడానికి యువత సిద్ధం, రైతులు సిద్ధం, ఉద్యోగులు సిద్ధం, బాధిత వర్గాలు అన్నీ సిద్ధం అంటూ ముందే ఎదురు దాడికి దిగారు. ఈ తరహా కౌంటర్ కొంత కొత్తదనంతో సాగింది.

ఇక జగన్ చెప్పిన ప్రజలే స్టార్ క్యాపెంయినర్లు అనే విషయంలో కూడా చంద్రబాబు చాలా సింపుల్ పదాలతో...ఆ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. అవును ప్రజలే రేపు ఎన్నికలకు స్టార్ క్యాంపెయినర్లు జగన్ రెడ్డీ నువ్వు చెప్పింది నిజమే. నీ బాధిత 5 కోట్ల మంది ప్రజలూ రేపు మాకు స్టార్ క్యాంపెయినర్లే, నిరుద్యోగ యువత, భద్రత లేని మహిళలు, ఎండిన పొలాలు, ఆగిన సాగునీటి ప్రాజెక్టులు, బాధిత దళిత, బడుగు వర్గాలు కూడా రేపు నిన్ను ఓడించడానికి స్టార్ క్యాంపెయినర్లే అంటూ పర్ ఫెక్ట్ కౌంటర్ ఇచ్చారు.

అలాగే జగన్ చెప్పే విశ్వసనీయతపై....98 శాతం హామీలు అమలు చేశాను అంటున్న ప్రకటనలపై మరింత ఘాటుగా చంద్రబాబు స్పందిస్తున్నారు. జగన్ నాడు ఇచ్చిన హామీలు.....చేసిన వాగ్దానాల వీడియోలను ఏకంగా తన సభలో ప్లే చేస్తున్నారు. రా కదలి రా సభల్లో పెద్ద స్క్రీన్ లపై జగన్ నాటి హామీలను ప్రసారం చేసి....వీటి సంగతి ఏంటి జగన్...ఇదేనా విశ్వసనీయత అంటే అని ప్రశ్నిస్తున్నారు. ఆ వీడియోలు అన్నీ వేసి మరీ....కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెచ్చావా, మద్య నిషేధం చేశావా, బాబాయి హంతకులు అరెస్టు అయ్యారా, సిపిఎస్ రద్దు జరిగిందా, జాబ్ క్యాలెండర్ ఇచ్చావా, డిఎస్సీలు వేశావా, పోలవరం కట్టావా, రాజధాని పూర్తి చేశావా, కరెంట్ బిల్లులు తగ్గించావా అంటూ సభా ముఖంగానే ప్రశ్నిస్తున్నారు. సభలో లైవ్ లో ప్లే చేస్తున్న ఈ వీడియోలు ఇటు టీడీపీ వారు గట్టిగా ప్రశ్నించడానికి కాన్ఫిడెన్స్ ఇవ్వడంతో పాటు...వైసీపీ వారిని గుచ్చినట్లు ఉంటున్నాయి. ఈ వీడియోలు జగన్ కు, వైసీపీ నేతలకు పంటికింద రాయిలా తగులుతున్నాయి. ఇదండీ జగన్ విశ్వసనీయత అని సవాల్ చేసి అడగడం ద్వారా చంద్రబాబు వైసీపీ శిబిరాన్ని డిఫెన్స్ లోకి నెట్టేస్తున్నారు. దీంతో ఎప్పటిలా వీటికి సమాధానం చెప్పకుండా తమదైన తిట్లతోనే వైసీపీ మంత్రులు, నేతలు ప్రెస్ మీట్లు పెడుతున్నారు.జగన్ భీమిలి సభలో ఊరూరా నా మార్క్ అని చెపితే...దానికి కూడా చంద్రబాబు పొన్నూరు సభలో గట్టిగానే రిప్లై ఇచ్చారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంపు, 50 రూపాయల మద్యం బాటిల్ 200 రూపాయాలు, ఉచితంగా దొరికే ఇసుక బంగారం అవ్వడం, నిరుద్యోగంలో రాష్ట్రాన్ని నెంబర్ చేయడం, తండ్రి హత్యపై పోరాడుతున్న చెల్లిపైనే కేసు పెట్టడం కూడా నీ మార్కే అంటే చంద్రబాబు ఆయా అంశాలను ప్రస్తావిస్తూ జగన్ ను నిలదీశారు.

ఇలా రా కదలి రా సభల్లో చంద్రబాబు ప్రసంగాలు, తీసుకుంటున్న అంశాలు కొత్తగా సాగుతున్నాయి. గత ఎన్నికల్లో జగన్ పార్టీ చంద్రబాబు పై ఒక స్లోగన్ తెస్తే దానికి కౌంటర్ కూడా నాడు ఇవ్వలేక పోయారు. అయితే ఇప్పుడు జగన్ ఏం చెప్పినా దానికి ఫిట్టింగ్ రిప్లై ఇస్తూ వచ్చే ఎన్నికలకు జగన్ కు పర్ ఫెక్ట్ స్లోగన్ లేకుండా చంద్రబాబు మాటల దాడి చేస్తున్నారు.

వైసీపీకి మీడియా బలం ఎంత ఉన్నా....చంద్రబాబు చేస్తున్న ఈ డైరెక్ట్ హిట్ సోషల్ మీడియా ద్వారా మెల్లగా సామాన్య ప్రజల్లోకి వెళుతోంది. కొన్ని సమాధానం చెప్పుకోలేని ప్రశ్నలు అధికార పార్టీని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ప్రజలు కూడా లిజనింగ్ మూడ్ లో ఉండడంతో వైసీపీ ఆత్మరక్షణలో పడుతుంది. ప్రజల ఆలోచనల్లో మార్పు తేవడంలో ప్రసంగాలు చాలా కీలకం. ప్రస్తుతం మంచి జోరు, స్పీడు మీద ఉన్న చంద్రబాబు దీన్ని మరింత దూకుడుగా ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది. అధికార పక్షం చెప్పిన దానికి సమాధానం ఇచ్చుకునే విధానం నుంచి అధికారం పక్షం సమాధానం చెప్పుకోలేని పరిస్థితి క్రియేట్ చేయాల్సి ఉంది. మరి రానున్న రోజుల్లో బాబు స్పీడుకు బ్రేకులు వేసేందుకు వైసీపీ ఎలాంటి వ్యూహాలు రచిస్తుందో...ఎలాంటి స్లోగన్స్ తో, ప్రణాళికతో ముందుకు వస్తుందో చూడాలి. ప్రస్తుతానికి మాత్రం జగన్ తీసుకున్న ప్రతి స్లోగన్ ను తిప్పి కొట్టడంలో చంద్రబాబు పూర్తిగా సక్సెస్ అయ్యారు అని చెప్పవచ్చు.

# నడిగడ్డలో 2కోట్ల25లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:
నంద్యాల పట్టణం ఓల్డ్ టౌన్ 2,3,4,5,6 వార్డు పరిదిలోని నడిగడ్డలో ఆత్మకూరు బస్ స్టాండ్ నుండి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు సీసీ మెయిన్ రోడ్డును, త్రాగునీటి పైప్ లైన్ ను కౌన్సిలర్ ఆరిఫ్ నాయక్ అధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు పాంషావలి, స్థానిక కౌన్సిలర్ లు ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల పట్టణంలోని ఓల్డ్ టౌన్ ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నంద్యాల ఓల్డ్ టౌన్ ప్రాంతంలో 2కోట్ల25 లక్షల వ్యయంతో నూతన సీసీ మెయిన్ రోడ్డును, త్రాగునీటి పైప్ లైన్ నిర్మించి ప్రజలకు అంకితం చేయడం గర్వంగా, సంతోషంగా ఉందన్నారు. అలాగే ఓల్డ్ టౌన్ ప్రాంతంలోని అన్ని వార్డులలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టు, ఇతర అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రతిపక్ష టీడీపీ నాయకులకు ఓల్డ్ టౌన్, ఈ ప్రాంతంలో నివసిస్తున్న ముస్లిం మైనార్టీలు, వారి ఓట్లు గుర్తుకు వస్తాయని, అభివృద్ధిని చేసేందుకు మాత్రం వారికి గుర్తుకు రాదన్నారు. టీడీపీ నాయకులు ఉప ఎన్నికల సందర్భంగా నంద్యాల పట్టణ ప్రజలకు అభివృద్ధి చేస్తామంటూ మాయమాటలు, హామీలను గుప్పించి ఓట్లను దండుకున్నారే తప్ప ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. మాజీ మంత్రి శిల్పామోహన్ రెడ్డి టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుని నంద్యాల అభివృద్ధికి 50కోట్ల రూపాయలు నిధులు కేటాయించవలసినదిగా కోరగా... చెట్లకు డబ్బులేమన్నా కాస్తున్నాయా అంటూ వ్యంగ్యంగా చంద్రబాబు బదులివ్వడం విడ్డూరంగా ఉందన్నారు. అయితే బై ఎలక్షన్ వచ్చినపుడు మాత్రం నంద్యాల అభివృద్ధికి వెయ్యికోట్లు కేటాయిస్తాను అంటూ మాయ చేసి ఓట్లను కొల్లగొట్టి అధికారం చేపట్టారని, ఆ వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేస్తే నంద్యాలలో అభివృద్ధి ఎక్కడా కనిపించలేదని ఎద్దేవాచేశారు. వారు అభివృద్ధి చేసి ఉంటే నేడు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో తాము పట్టణంలో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజ్ లు, కల్వర్టు, ఇతర అనేక అభివృద్ధి చేప్పట్టాల్సిన పనిలేదుకదా అన్నారు. బూటకపు మాటలతో ప్రజలకు మబ్యపెడుతూ పట్టణంలో తిరుగుతున్న టీడీపీ నాయకుల మాటలతో ప్రజలు మోసపోవద్దన్నారు. నంద్యాలలో అభివృద్ధి జరగలేదని చెబుతున్న ప్రతిపక్ష నాయకులు నంద్యాలలో ఓల్డ్ టౌన్ ప్రాంతంలో తిరిగితే అభివృద్ధి కళ్లకుకట్టినట్లుగా కనిపిస్తుందన్నారు. ఈ ఎల్లో మీడియా తప్పుడు రాతలు రాస్తున్నదని, అయితే 14 సంవత్సరాలలో టీడీపీ ప్రభుత్వంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే చంద్రబాబు 14 సంవత్సరాలు సీఎంగా, నంద్యాల నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు ఫరూక్ దశాబ్దాల కాలంగా ఎన్నో పదవులు, మంత్రిగా అధికారంలో ఉన్న సమయంలో నంద్యాలకు ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. ఎన్నికలు వచ్చినపుడు తాము ఏమి చేశారో టీడీపీ నాయకులు చెప్పరని, కేవలం దుష్ప్రచారాలు చేస్తూ ముస్లిం మైనార్టీల ఓట్లను దండుకోవడానికి పథకాలు వేస్తారని విమర్శించారు. తాము ఎనాడైనా ఎవ్వరినైనా ఇబ్బందులు పెట్టామా? ఎవ్వరి దగ్గరైనా ఒక్క రూపాయి లంచం తీసుకున్నామా? చెప్పాలన్నారు. కేవలం తమకు తోచినంతగా ప్రజాసేవాకార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కరోనా కష్టాలలో ఉన్నపుడు ఈ టీడీపీ నాయకులు ఎక్కడ దాక్కున్నారో చెప్పాలని, నాడు తాము ప్రజల కష్టాలలో తోడుగా అండగా ఉన్నామని, మంచి చేసిన వారినే ప్రజలు నమ్మాలన్నారు.నడిగడ్డ శిల్పా అడ్డ అంటూ ఎంతో మంది అంటున్నారని, ప్రజల అభిమానం ఇలాగే ఉండాలని కోరారు. తమపై చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.మైనార్టీల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నంద్యాలలో మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించారని, పెద్ద పీట వేశారన్నారు.ఎమ్మెల్సీగా ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్పర్సన్ గా మాబున్నీసా, 13 మంది కౌన్సిలర్లు, ఒక కోఆప్షన్ సభ్యుడికి అవకాశం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో నంద్యాల ప్రజలు మరొక సారి తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ పీ ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ కలాం భాష, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికలారెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, కౌన్సిలర్స్ హరిఫ్ నాయక్, సమ్మద్, , సాదిక్,బాషీద్ ,చంద్రశేఖర్ రెడ్డి కోఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రమణ్యం, సలాం ముల్లా, వైసీపీ నాయకులు చంద్ బి, గోపాల్ రెడ్డి, భీమినిపల్లె వెంకటసుబ్బయ్య, టివి రమణ, రహమతుల్లా, దేవనగర్ బాషా, రామచంద్రుడు, జలీల్ బాష, పైలట్, గోరేబాషా, నవభారత్ హుస్సేన్, కిరణ్ కుమార్, లక్ష్మినారాయణ, గన్ని బ్యగ్స్ షేక్షా, డిఎస్ రసూల్, సాయిరాం రెడ్డి , నాగరాజు,సభిన, సద్దాం, లాల్ బాషా, వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు



## సుప్రీంకోర్టు తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు.

### -నంద్యాల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:
నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీ నందు
వార్డు ఇంచార్జ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి నంద్యాల టీడీపీ ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ విత్తనాభివృద్ధి మాజీ ఛైర్మన్ ఏవి సుబ్బరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ పాల్గొన్నారు.ఇంటి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలిందని,చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడుని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఓ చెంపపెట్టని,అధికార గర్వంతో జగన్ రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడివి అని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైంది అని అన్నారు.సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యాలకు ఇప్పటికైన జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు సిగ్గుపడాలని హితవుపలికారు.ఏవి సుబ్బరెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న జగన్ ను ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు.నిజం గెలవాడానికి ఆలస్యం కావచ్చు కానీ కచ్చితంగా గెలుస్తుందని జగన్ రెడ్డి ఇప్పటికైనా అర్థం చేసుకోవాలని అక్రమ కేసులు పెట్టి వాటిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలని చూస్తున్నారు అని ధ్వజమెత్తరు జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను రా.. కదలిరా.. ద్వారా చంద్రబాబునాయుడు ఎత్తి చూపిస్తున్నారని, నెలరోజుల పాటు అవిశ్రాంతంగా జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సభల ద్వారా వేల మందికి జగన్ అరాచకాలను విస్తరిస్తున్న పోరాట యోధుడు చంద్రబాబు నాయుడని తెలుగుదేశం పార్టీకి పెద్ద ఎత్తున ప్రజల మద్దతు ఉందని 5 కోట్ల ప్రజలే టీడీపీ స్టార్ క్యాంపైనర్లు గా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాబుల్లా. రామయ్య.బొట్టు వెంకటేశ్వర్లు. దామోదర్.భాస్కర్.విజయ శేఖర్ యాదవ్. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించండి.

### -జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 30:
జాతిపిత మహాత్మా గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించి ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలితో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీజీ సిద్ధాంతాలను అనుసరిస్తూ ఆయన చూపిన అహింసా వాద మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయ వ్యక్తి అని కొనియాడారు. స్వేచ్ఛ వాయువులతో జాతి అభివృద్ధి చెందాలని మహాత్మా గాంధీ చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు మననం చేసుకోవాలని జేసీ అన్నారు. స్వాతంత్రం కొరకు ప్రజలందరినీ చైతన్య పరచడంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. సమాజ హితం కోరుతూ ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. అంతకుముందు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పురస్కరించుకొని రెండు నిమిషాల పాటు అందరూ మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.పుల్లయ్య, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, అన్ని సెక్షన్ల సూపర్డెంట్లు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి శిల్పాకుటుంబాన్ని ఆశీర్వదించాలని కోరిన కౌన్సిలర్ నాగిని రవిసింగారెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:
ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వాన్ని గుర్తుంచుకోవాలని, మరోసారి శిల్పాకుటుంబాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సతీమణి, శిల్పాచారిటీ చైర్మన్ నాగినిరవిసింగారెడ్డి కోరారు. మంగళవారం 36వ వార్డులో వైఎస్సార్ ఆసరా 4వ విడత స్వయంసహాయక బృందాలకు రుణమాఫీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, సంద్యాల పట్టణంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా వార్డు పరిదిలోని స్వయం సహాయక బృందాలకు రుణమాఫీ చెక్లను అందజేశారు. సీఎం చిత్రపటానికి క్షరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగావిద్య, వైద్య, వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి అనేక సంక్షేమకార్యక్రమాలను చేపట్టారన్నారు. మహిళలు విద్యావంతులైతే కుటుంబం,సమాజం బాగుంటుందన్నారు.



మహిళలకు ప్రభుత్వ పథకాలలో అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. నంద్యాల పట్టణంలో ఎమ్మెల్యేగా శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి గెలిచిన నాటి నుండి నేటి వరకు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని, ఈ నిరంతంప్రక్రియగా కొనసాగుతున్నదని, కేవలం ఒక్క రోజుతో అన్ని అభివృద్ధి పనులుసాధ్యం కావన్నారు. సాయం చేసిన వారిని గుర్తు పెట్టుకోవాలని, సమయం వచ్చిందని మీ అందరి ఆశీర్వాదాలు తమపై ఉండాలని కోరారు. గతంలో ఓడినా గెలిచిన శిల్పాసేవాకార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మంచి నిర్ణయం తీసుకోవాలని మంచి చేసిన ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి భాస్కరరెడ్డి, వార్డు వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

## ప్రాక్టికల్స్ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న కళాశాల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

### ఐ పిడియస్ యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ


ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:
నంద్యాల జిల్లాలో ప్రాక్టికల్స్ పేరుతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు నుండి డబ్బులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల పై విచారణ చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడియస్ యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ ఆరోపించారు. సోమవారం నాడు నంద్యాల నగరంలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో నంద్యాల పట్టణ ముఖ్యమైన నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి.రఫీమాట్లాడుతూ ఇంటర్ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులుకు ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 5వ తేదీ నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో నంద్యాల జిల్లా ఉన్న ప్రైవేటు కార్పొరేటు జూనియర్ కళాశాలలో
విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని,విద్యార్థులకు మాయ మాటలు చెబుతూ ప్రాక్టికల్స్ చేసే సమయంలో ఇతర కళాశాలలో నుంచి ఇక్కడికి లెక్చరర్స్ వస్తారు వారికి డబ్బులు ఇవ్వాలి మీకు అధికంగా మార్కులు వేస్తారు అని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారుని ఒక్కొక్క విద్యార్థి నుంచి 1500 నుండి 2000 వేల రూపాయలు వరకు డబ్బులు వసూలు చేస్తున్నారు. డబ్బులు ఇవ్వనటువంటి విద్యార్థులను మానసికంగా నైతికంగా ఒత్తిడి గురి చేస్తున్నారు ప్రాక్టికల్స్ పేరుతో విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తే కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఇంటర్ అధికారులకు డిమాండ్ చేశారు. తక్షణమే ఆర్ ఐ ఓ జూనియర్ కళాశాల తనిఖీలు నిర్వహించి వసూళ్లకు పాల్పడుతున్న కళాశాలలో సీజ్ చేయాలని వారి డిమాండ్ చేశారు . లేనిపక్షంలో కళాశాల ఎదురుగా ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పిడియస్ యు సహాయ కార్యదర్శి బాలాజీ పట్టణ అధ్యక్షులు షాహిద్, రవితేజ, కళ్యాణ్ ,పవన్ కళ్యాణ్ ,కిరణ్,హరి తదితరులు పాల్గొన్నారు



## నంద్యాల మున్సిపాలిటీలో

# గోల్మాల్ ?

- జె సిబి లతో పనులు చేశామని కోటి రూపాయలు బిల్లులు కాజేసినట్లు సమాచారం.
- పనులు చేయకపోయినా చేసినట్లు బిల్లులు పెట్టీ కోటి పైనే కాజేశినట్లు తెలుస్తోంది.
- మున్సిపాలిటీలో మూడు నెలల జమా ఖర్చుల వివరాలు బహిర్గతం చేసే దమ్ము వుందా,ప్రశ్నించేవారు వున్నారా.
- ఒక కాంట్రాక్టర్ కీలక పాత్ర పోషించి నట్లు గుస,గుస లు వినిపిస్తున్నాయి.
- మూడు నెలల్లో ఎక్కడ,ఏమి పనులు జరిగాయి.
- ఏ పనులకు బిల్లులు ఇచ్చారు అంతా గోప్యం





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:

నంద్యాల మున్సిపాలిటీలో పనుల వివరాలు గోప్యం.అధికారులను అడిగితే సమాచారం వుండదు. అడిగినవారి పై చిందులు తప్పా అసలు విషయం బయటకు పొక్కదు.ఏడాదిగా శానిటేషన్ లో ఎంత మంది పని చేస్తున్నారు,వాహనాలు ఎన్ని,ఒకొక్క వాహనానికి డీజిల్ ఎంత ఖర్చు పెడుతున్నారు అన్న ప్రశ్నకు సమాధానం వుండదు.గత కౌన్సిల్ లో రెండు ట్రాక్టర్లు కొనుగోలు విషయంలో అధికారులు పొంతనలేని సమాధానం చెప్పిన విషయం విదితమే.ప్రశ్నించే వారు లేకపోవడంతో శానిటేషన్ లో వారు చెప్పిందే వేదంగా నడుస్తున్నట్లు సమాచారం.తాజాగా నంద్యాల మున్సిపల్ కార్యాలయం కు జెసిబి ఉంది.అసలు జెసిబి పని చేస్తుందా లేదా.ఒకవేళ పనిచేస్తుంటే అదనంగా మరి కొన్నిటిని బాడుగకు తీసుకొని పనులు ఎక్కడైనా చేశారా,చేసివుంటే ఎక్కడ చేసారో వివరాలు తెలుపుతారా అంతా గోప్యంగా పెట్టడమెనా.ఇటీవల నంద్యాల లో పారిశుధ్యం లోపించడంతో సిబ్బంది సరిపోవడం లేదని చెప్పడంతో 60 మంది సిబ్బందిని తీసుకున్న విషయం తెలిసిందే.వారితో కాల్వల్లో పూడికలు తీఇస్తు వున్నారు.కొన్ని ప్రాంతాల్లో జేసిబి నీ ఉపయోగిస్తున్నారు.కానీ అదనంగా కొన్ని జేసిబి లతో పని చేయకున్నా పని చేసినట్లు బిల్లులు దొబ్బి నట్లు సమాచారం.అధికారులు శానిటేషన్ కు ఏడాది నుంచి ఎంత మంది సిబ్బంది,ఎన్ని వాహనాలు,ఎంత డీజిల్,ఎన్ని జెసిబి లతో పని చేయించారు అన్నా విషయాలు బహిర్గతం చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.మరో వైపు రెగ్యులర్ ఉద్యోగుల స్థానం లో మరొకరు ఉద్యోగాలు చేస్తూ వారికి,వీరికి అమ్యామ్యాలు అందుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.దోమలు ప్రజలపై దండయాత్ర చేస్తున్నా అధికారులకు ఒక్క దోమ కుట్టినట్టుకూడా లేదు. జెసిబి బిల్లులు, డిజెల్ వినియోగం అంతా మాయ,మాయ అంటున్నారు. మున్సిపాలిటీనా మజాకానా.



## రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా గారిని బైరెడ్డి సిద్దార్థ రెడ్డీ గారిని కలిసిన ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం.

శిరివెళ్ల :- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు అర్ కె రోజా గారిని శాప్ క్రీడల ఛైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డీ గారిని శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వైసీపీ యువ నాయకుడు నాయక్ మహమ్మద్ వసీం గారు ఎమ్మెల్యే గంగుల భిజెంద్రరెడ్డి గారితో పాటు రాష్ట్రమంత్రికి సాధార స్వాగతం పలికారు.
ఆళ్లగడ్డలో ఇండోర్ స్టేడియం ప్రారంభించేందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి అర్ కె రోజా గారిని క్రీడల ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డీ గారిని ఎమ్మెల్యే తో పాటుగా కలిసి శిరివెళ్ల మండల అభివృద్ధి గురించి చర్చించారు.
శిరివెళ్ల మండలంలో ఎంతోమంది క్రీడాకారులు ఉన్నారని వారి ప్రతిభాపాటలు వెలిగితీసేందుకు ఆడుదాం ఆంధ్ర అందరి ఆట ప్రోగ్రాం ఎంతగానో దోహదపడిందని ఎంపీపీ మంత్రి కి వివరించారు.
ఆంధ్రప్రగతి సిరివెళ్ల జనవరి 30:
గ్రామీణ సచివాలయ స్థాయి నుండి రాష్ట్రస్తాయి వరకు క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం లభించినట్లు తెలియజేశారు.
ఆడుదాం ఆంధ్ర అందరి ఆట కార్యక్రమం ఎంతో మంది క్రీడాకారులను వెలుగులోకి తెచ్చిందని నేడు విజేతలకు రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా మరియు షాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల భిజెంద్ర రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం పట్ల క్రీడాకారులు ఎంతగానో హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎంపీపీ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖాధికారి రంగారెడ్డిపై చర్యలు చేపట్టాలి.




ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 30:
విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖాధికారి రంగారెడ్డిపై విద్యాశాఖ ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ చర్యలు చేపట్టాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. కర్నూలు నందలి స్థానిక బి క్యాంపులో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు ఇద్దరు ఉపాధ్యాయుల సర్వీసు రిజిస్టరులు కనపడటం లేదని జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి దృష్టికి వచ్చిన నేటి వరకు ఆ సర్వీసు రిజిస్టరులు కనపడకుండా చేసిన వారిపై ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం పై ఆంతర్యం ఏమిటి ? అంతేకాకుండా నాడు– నేడు నిధుల్లో జరిగిన అవినీతి గురించి ఏలాంటి చర్యలు లేవు. అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు,పక్కన కాలేజీకి చెందిన ఉపాధ్యాయులు ఇద్దరూ రంగారెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారని, వారి రాజకీయ పలుకుబడికి దళిత మహిళా ప్రధానోపాధ్యాయురాలిని బలి చేయడం సరికాదని ఆమె తెలిపారు. అసలు బి క్యాంపు బాలుర ఉన్నత పాఠశాలలో ఏం జరుగుతుంది? అని ఆమె ప్రశ్నించారు. పాఠశాల నందు పనిచేస్తున్న దళిత ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయురాలిని పెద్ద రెడ్లు (రెడ్డి ఉపాధ్యాయులు) వాళ్ళ అవినీతి చర్యలకు,స్వార్ధ పనులకు బలిపశువులను చేసి వేధించడం ఎంత వరకు సమంజసం అని ఆమె అన్నారు. పాఠశాలలో ఇంత నేరపూరిత కుట్రలు జరుగుతున్నా జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించి ఇప్పుడు పదవీవిరమణ ఫంక్షన్లు చేసుకుని వెళ్ళిపోతూ బాధ్యతారహితంగా వ్యవహరించడం బాధాకరమని ఆమె తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన రంగారెడ్డికి పదవీవిరమణ తర్వాత ఇచ్చే బెనిఫిట్స్ ఇవ్వకుండా అతనిపై ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ చర్యలు చేపట్టాలని పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. దళిత మహిళా ప్రధానోపాధ్యాయురాలి ఫిర్యాదును పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించిన రంగారెడ్డి పై చట్టపరమైన చర్యలు చేపట్టేలా బాధితురాలితో కలిసి మహిళా ఐక్య వేదిక పోరాడుతుందని ఆమె తెలిపారు.



## ఏఐకేఎంఎస్ రాష్ట్ర10వ మహాసభలను జయప్రదం చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:
కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించేందుకు, రాష్ట్రవ్యాప్తంగా రైతాంగ ఉద్యమాన్ని నిర్మించేందుకు ఫిబ్రవరి 3,4వ తేదీలలో గుంటూరులో నిర్వహించే ఏఐకేఎంఎస్ రాష్ట్ర 10వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిడిఎస్ జిల్లా అధ్యక్షులు రఫీ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు స్థానిక నంద్యాల పట్టణంలో రాష్ట్ర మహాసభ గోడపత్రికలను మరియు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా నిర్వీరం చేసిందన్నారు.. ఒకపక్క రైతు భరోసా పేరుతో మరోపక్క రైతులకు విద్యుత్ మీటర్లు బిగిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ద్వంద వైఖరి వ్యవహరిస్తూ రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి దేశవ్యాప్తంగా రైతాంగ ఆదాయాన్ని కార్పొరేట్లకు దానోహం చేయాలని చూస్తుందని అన్నారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు ,త్రాగునీరు అందించేందుకు రాష్ట్ర మహాసభలలో చర్చించేందుకు సన్నదమవుతున్నామని తెలిపారు. కావున రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు జరుగుతున్న ఏఐకేఎంఎస్ 10వ రాష్ట్ర మహాసభలకు రైతాంగం కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు అల్లా బకాష్, సోమన్న, రమణ, మల్లికార్జున, బండి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ సేవలు చిరస్మరణీయం.




ఆంధ్ర ప్రగతి పాణ్యం జనవరి 30:.
జనవరి 30 న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మన జాతిపిత శ్రీ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా, పాణ్యం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక పాణ్యం మండలంలో, చుట్టుపక్కల 18 గ్రామాల నుండి నిత్యం రెండువేల మంది విద్యార్థులు డిగ్రీ తరగతి లో చేరి డిగ్రీ పట్టా పొంది, ఐఏఎస్, ఐపీస్,, లాంటి పెద్ద పెద్ద ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులను, గ్రామాలను మండలాలను, దేశాలను అభివృద్ధి చేయడానికి తోడ్పడాలని ఎంతో ఆశగా ఉన్నకలలు నిలబడిపోతున్నాయి,. ఎందుకంటే పాణ్యం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వచ్చింది కానీ మాకు సరైన కోర్సులు లేవు అలాగే సరైన అధ్యాపకులు లేరు మౌలిక వసతులు కూడా లేవు, ఇలా చెప్పుకుంటూ పోతేచాలా ఉన్నాయి. ప్రభుత్వము వెంటనే స్పందించిమాకు 5 ఎకరాల స్థలం కేటాయించి మాకు కొత్త బిల్డింగు ఏర్పాటు చేయాలని కొరత ఉన్నాం భారత విద్యార్థి ఫెడరేషన్, నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి బత్తిని ప్రతాప్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా చదువుకోడానికి సరైన వసతులు బుక్స్ కూర్చోవడానికి తరగతి గదులు కూడా లేని పరిస్థితి ఏర్పడుతున్నది. కనుక పాణ్యం మండలం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 5 ఎకరాల స్థలం కేటాయించాలి వారికీ మౌలిక సదుపాయాలు బుక్స్ కంప్యూటర్స్ పర్మినెంట్ అధ్యాపకులు, ఏర్పాటుచేయాలనీ కోరుతున్నాము,ఈవిషం పై ఈరోజు మహాత్మా గాంధీకి ఆల్ ఇండియా ఫార్వర్డ పార్టీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు వనం వెంకటాద్రి ముందుగా మహాత్మునికి నివాళులు అర్పించి అనంతరం రెండు నిమిషాలు అయన మనసు కు శాంతి చేకూరాలని మౌనం పాటించాము తరువాత వినతిపత్రం ఇచ్చి పాణ్యం లో అధికారులు పాలకులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా ప్రవర్తించడం వలన ఈ పాణ్యం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 5 ఎకరాల స్థలం కేటాయించడం లేదు అలాగే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం లేదనివారువాపోయారు,. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు రాజు మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడు రాజు, ఉపేంద్ర, అశోక్, లలిత సుజాత తదితరులు పాల్గొన్నారు.ద

## జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:
జిల్లా పరిధిలోని నంద్యాల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లోని గాంధీవిగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడమైనది. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్త, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు భవనాశి మహేష్, మునిసిపల్ వైస్ ఛైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మలిపెద్ది నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ నీవిజయ శేఖర్, కోశాధికారి మామిల్ల నాగరాజు, అదనపు కార్యదర్శి ఆదవేని మురళి, జిల్లా ఉపాధ్యక్షులు కశెట్టి చంద్ర శేఖర్,జనార్ధన్,సుబ్బారావు, పొల అనిల్,శివశంకర్, సుమశ్రీ రవి,కార్తిక్,కుమార్,సందీప్, , తదితరులు పాల్గొన్నారు, అనంతరం అక్కడ ఉన్న వారికి అల్పాహారం పాకెట్స్ పంపిణీ చేయడమైనది.



# కుష్టు వ్యాది నిర్మూలన పై విస్తృత ప్రచారం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:

జనవరి 30వ తేదీ జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం నంద్యాల నందు జిల్లా అధనపు వైద్యాధికారి డాక్టర్ యమ్. శారదా బాయి గారి అధ్యక్షతన మహాత్మాగాంధీ వర్ధింతిని జాతీయ కుష్టు నిర్మూల దినంగా జరపబడుతున్న సందర్భంగా మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి గనంగా నివాళులు అర్పించడం జరిగింది. 30 జనవరి 2024 నుండి 13.02.2024 వరకు, 15 రోజుల పాటు జిల్లా లో కుష్టు వ్యాది నిర్మూ లనపై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది చే స్పెర్స్ లెప్రసీ అవేర్నెస్ క్యాంపెయిన్ గురించీ అవగాహన కార్యక్రమాలు జరపబడుతున్నాయని డి ఎల్ ఏ టి వారు ఒక ప్రకటన లో తెలిపారు. అలగే జిల్లా లోని ఈ 15 రోజుల పాటు వైద్య సిబ్బంది కుష్టు వ్యాది నిర్మూలన పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని



కోరారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా వైద్యాధికారి వారు కార్యాలయ సబ్బంది చేత కుష్టు వ్యాది నిర్మూలకు క్రుషి చేయాలని ప్రతిజ్ఞ చేఇంచారు. ఈ సమావేశం లో అదనపు జిల్లా అధికారి, ప్రభుత్వ వైద్యశాల అధికారి డాక్టర్ వరప్రసాద్ కుష్టు వ్యాధి నిర్మూలనకు సంబంధించిన కలెక్టర్ సందేశం ను చదివి వినిపించారు.ఈ సంవవత్సరం నేపద్యం వివక్షితను నిర్మూలిద్దం గౌరాన్ని స్వాగతిద్దాం అనే నినాదంతో ముందుకు



సాగుధాం .అలాగే 2007 నాటికి లెప్రసీ లేని దేశంగా మారుద్దం అని తెలియ చేసారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జఫ్రుల డి సి హెచ్, డాక్టర్ శిరీష డాక్టర్ చంద్రశేఖర్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జగదీష్ డాక్టర్ చంద్రారెడ్డి డాక్టర్ కాంతారావు, డాక్టర్ సునీత మరియు మెడికల్ ఆఫీసర్స్ విజయ్ కుమార్ ఏఎన్ఎం లో ఆశా కార్యకర్తలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంలో మహిళలకు సముచిత స్థానం.

## -రాష్ట్ర మంత్రి ఆర్కే రోజాని కలిసిన జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజఫర్ హుస్సేన్.



ఆంధ్రప్రగతి శిరివెళ్ల జనవరి30: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు సామాజిక ఆర్థిక రాజకీయ రంగంలో సముచిత స్థానం కల్పించారని కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజఫర్ హుస్సేన్ పేర్కొన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఎమ్మెల్యే గంగుల భిజెంద్ర రెడ్డి స్వగృహంలో రాష్ట్ర మంత్రివర్యులు ఆర్కే రోజాని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర మంత్రి వర్యులు రోజా నంద్యాల కర్నూలు జిల్లాల పరిధిలోని మహిళా సంక్షేమం వ్యవసాయ అభివృద్ధి అంశాల పట్ల చర్చించారు. ఈ సందర్భంగా గతంలో ఎప్పుడు లేని విధంగా చట్టసభలలో మహిళలకు ప్రాధాన్య కల్పించిన ఘనత ఒక వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిదేనని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల భీజేంద్ర రెడ్డి ప్రభుత్వ జలవనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి గారు కల్పించిన రాజకీయ ప్రాధాన్యతను సద్వినియోగం చేసుకొని మహిళల సంక్షేమానికి వ్యవసాయ అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు.జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సమయం నుండి నేటి వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ అభివృద్ధికి మహిళ ప్రతినిధి అయినప్పటికీ పార్టీ కార్యక్రమాలలో ప్రభుత్వ కార్యక్రమాలలో చురుగుగా పాల్గొంటున్నందుకు రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా గారు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజఫర్ హుస్సేన్ గారిని అభినందించారు.

# వైసీపీకి మరో షాక్..

2019 ఎన్నికల ముందు మాగుంటను టీడీపీ నుంచి వైసీపీలోకి తీసుకురావడంలో ఆయనే కీలక పాత్ర పోషించారు. అయితే అభ్యర్థుల మార్పుల్లో భాగంగా మాగుంటకు టికెట్ లేదని పార్టీ అధిష్టానం చెప్పడంతో బాలినేని రంగంలోకి దిగారు. మాగుంట సీటు విషయంలో సీఎం జగన్‌తో బాలినేని పలుమార్లు భేటీ అయినప్పటికీ ఫలితం లేకపోయింది. మాగుంట స్థానంలో చెవిరెడ్డిని ఒంగోలు అభ్యర్థిగా ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతుంది.

దీనిపై మరోసారి సీఎం జగన్‌ను కలవడానికి సీఎంఓ కార్యాలయానికి వచ్చిన బాలినేనికి ఛేదు అనుభవమే ఎదురైందని తెలుస్తోంది. సీఎం బిజీగా ఉన్నారని కలవరని చెప్పడంతో బాలినేని నిరాశగా వెనుతిరగడం జరిగింది. ఈక్రమంలోనే మాగుంటకు సీటు లేదని వైసీపీ పెద్దలు బాలినేనికి తేల్చి చెప్పినట్టుగా తెలుస్తోంది.

మాగుంట అంశాన్ని తేల్చిసిన వైసీపీ అధిష్టానం నెల్లూరు, ఒంగోలు కొత్త ఇన్‌ఛార్జ్‌గా చెవిరెడ్డిని నియమిస్తున్నామని బాలినేనికి స్పష్టం చేశారట. దీంతో ఒంగోలు ఎంపీ సీటు మాగుంటకు కాకుండా చెవిరెడ్డికి ఇస్తున్నారని సమాచారం అందుకున్న బాలినేని వైసీపీని వీడటానికి సిద్దపడినట్టుగా తెలుస్తోంది. వైసీపీ పెద్దలపై ఆగ్రహం వ్యక్తం చేసిని బాలినేని ..మాగుంటకు సీటు లేకపోతే తనకు ఫోన్ చేయవద్దని పార్టీ నేతలకు స్పష్టం చేసినట్టుగా సమాచారం అందుతుంది.

సీఎం పిలిచినా రాను అని బాలినేని ఖరాఖండిగా చెప్పేశారట. బాలినేనితో చర్చించడానికి ప్రయత్నించినప్పటికీ ఆయన వైసీపీ నేతలకు అందుబాటులో లేరని సమాచారం. ఈ ఘటన అనంతరం ఆయన హుటాహుటిన విజయవాడ నుంచి హైదరాబాద్ బయల్దేరారని తెలుస్తోంది

# జాతిపితకు నివాళులర్పించిన నంద్యాల బిజెపి కన్వీనర్ అభిరుచి మధు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:.

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ లో ఉన్నటువంటి మహాత్మ గాంధీ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు మాట్లాడుతూ.. భారత స్వాతంత్రోద్యమంలో గాంధీజీ పాత్ర ఎనిలేనిదని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని సత్యం అహింస అనే మార్గాల ద్వారా భారతదేశం నుండి బ్రిటిష్ వారిని వెళ్లగొట్టిన గొప్ప శాంతమూర్తి గాంధీజీ అన్నారు. నేటి యువత మహాత్మా గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని అభిరుచి మధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు కాశెట్టి చంద్రశేఖర్, గంగాధర్, ఉపేంద్ర, లక్ష్మి రెడ్డి, చల్ల మధు, మహిళా నాయకులు స్వాతి, అరుణ, మధుర, పద్మ, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆ మహాత్మానికి నివాళులర్పించడం జరిగింది.

# జిల్లా కలెక్టర్ కి ఆత్మీయ వీడ్కోలు.



ఆంధ్రప్రగతి నంద్యాల, జనవరి 30:

అధికారులు, ప్రజాప్రతినిధులు అందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించానాని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ అన్నారు.కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో ఎన్నికల నేపథ్యంలో బదిలీ అయిన జిల్లా కలెక్టర్ కి ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, మునిసిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళా రెడ్డి, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, డిఆర్ఓ పుల్లయ్య, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ డిగ్గినటరీ రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జిల్లా ఆవిర్భావ సమయంలో మౌళిక వసతులు, అధికార యంత్రాంగం బలహీనంగా వున్నప్పటికీ నెమ్మదిగా జిల్లా అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేశానన్నారు. విధి నిర్వహణలో తన అనుభూతిని అధికారులు, ఉద్యోగులతో పంచుకున్నారు.హాజరైన ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీఓలు, మండల తాసిల్దారులు, మండల అభివృద్ధి అధికారులు, ఇతర ఉద్యోగులు కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు.

# నారా భువనేశ్వరి కి తప్పిన పెను ప్రమాదం..



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 30: టిడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి పెనుముప్పు తప్పింది. ఆమె ప్రయాణించిన ఇండిగో విమానం ల్యాండింగ్ గేర్ తెరుచుకోలేదు.దీంతో ఆ విమానం కొద్దిసేపు గాల్లోనే చక్కర్లు కొట్టింది. దీంతో ఏం జరుగుతుందో తెలియని ఆయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. నిజం గెలవాలి పేరుతో ఆమె రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలను ఆమె కలుసుకుంటా వారికి ఆర్థిక సాయం చేస్తూ, ఆ కుటుంబాలను ఓదార్చుతున్నారు. ఇందులోభాగంగా, ఆమె మంగళవారం నుంచి హైదరాబాద్ నుంచి విజయవాడకు వచ్చారు. ఆమె ప్రయాణించిన ఇండిగో విమానం విజయవాడ గన్నవరంలో ల్యాండింగ్‌కు ప్రయత్నించగా, వీల్ తెరుచుకోలేదు. దీంతో పైలట్ ఆ విమానాన్ని మళ్లీ గాల్లోకి తీసుకెళ్లారు. కొద్దిసేపు విమానం గాల్లోనే చక్కర్లు కొట్టడంతో ఏం జరుగుతుందో తెలియక ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు.

ఆ తర్వాత కొద్దిసేపటికి ల్యాండింగ్ గేర్ తెరుచుకోవడంతో వీల్ బయటకు వచ్చింది. దీంతో విమానాన్ని పైలెట్ సురక్షితంగా కిందికి దించడంతో ప్రతి ఒక్కరూ ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత గన్నవరం విమానాశ్రయంలో ఆమెకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, మాజీ మంత్రి దేవినేని ఉమ తదితరులు స్వాగతం పలికారు. ఆమె మంగళవారం రేపల్లె, పర్చూరు, ఒంగోలు నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు.

# బిజెపి పట్టణ కార్యదర్శిగా చల్లా మద్దిలేటి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:

నంద్యాల బిజెపి పట్టణ కార్యదర్శిగా చల్లా మద్దిలేటి నీ నియమించినట్లు బిజెపి పట్టణ అధ్యక్ష్యులు కశెట్టి చంద్రశేఖర్ పేర్కొన్నారు.నంద్యాల బిజెపి కార్యాలయంలో నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు సమక్షంలో వడ్డెర సంఘానికి చెందిన చల్లా మద్దిలేటి నీ ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాయకులు వడ్డెర సంఘం వారితో ఓట్లు వేయించుకుంటారుకానీ పదవులు,సమస్యలు పరిష్కరించరని అన్నారు.కొద్ది రోజుల క్రితమే బిజెపి పార్టీలో చేరిన నాకు నాయకులు మంచి గుర్తింపు నిచ్చారు. అన్నారు.వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జరుపుకున్న అమరవీరుల దినోత్సవం



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:

నంద్యాల జిల్లాలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో జనవరి 30వ తేదీన అనగా మంగళవారం అమరవీరుల దినోత్సవం జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరెస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత విచ్చేసి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు ఆ మహనీయుని వర్ధంతి జనవరి 30ని "అమరవీరుల దినోత్సవం" గా జరుపుకుంటారు. స్వాతంత్ర్యం కోసం పోరాడటమే కాకుండా అంటరాని కులాలకు న్యాయపరమైన సేవలు అందించాలని పోరాడాడు. ఇలాంటి మహనీయులను వారి సేవలను స్మరిస్తూ భావితరానికి మంచి పౌరులను అందించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మరియు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి.

## -అమరవీరులకు, కోవిడ్ అమర వైద్యులకు ఘన నివాళి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30: నంద్యాల లయన్స్ క్లబ్ మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి లో భాగంగా జాతీయ అమరవీరుల దినోత్సవం, కోవిడ్ అమర వైద్యుల దినోత్సవం నిర్వహించారు. స్థానిక కళారాధన, దివ్యాంగుల సంఘం,లయన్స్ క్లబ్ కార్యాలయంలో,నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పీవీ సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజు ల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా జాతిపిత చిత్రపటానికి పూలమాలవేసి, కొవ్వొత్తులు వెలిగించి జాతీయ అమరవీరులకు, కోవిడ్ అమర వైద్యులకు నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ తదితరులు మాట్లాడుతూ కోవిడ్ విపత్కర పరిస్థితులలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి వైద్యులు లక్షలాది ప్రజల ప్రాణాలు కాపాడిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను మరవరాదని వారి స్పూర్తితో సమాజసేవలో ప్రతి ఒక్కరు తమ వంతు కర్తవ్యం నిర్వహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు కశెట్టి చంద్రశేఖర్,ఆంజనేయులు గుప్తా, ఎంపీ వి రమణయ్య, సాయి సందీప్,కళారాధన సభ్యులు పాత్రికేయులు పసుపులేటి జనార్ధన్, నటుడు శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

